కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ గణేశ భుజంగమ్ - భావార్థముతో

శ్రీ శంకరాచార్య విరచితం

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ గణేశ భుజంగమ్ - భావార్థముతో -

01. రణత్ క్షుద్రఘంటా నినాదాభిరామం
చలత్తాండవోద్దండ వత్పద్మతాలమ్।
లసత్తుంది లాంగోపరి వ్యాలహారం
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

మ్రోగుచున్న చిరుగజ్జల సవ్వడిచే మనోహరుడు, తాలము ననుసరించి ప్రచండ తాండవము చేయుచున్న పాద పద్మములు కలవాడు, బొజ్జపై కదలుచున్న సర్ప హారము లున్నవాడు, ఈశ్వరపుత్రుడు అగు గణాధీశుని స్తుతించు చున్నాను.

02. ధ్వని ధ్వంస వీణా లయోల్లాసి వక్త్రం
స్ఫురచ్ఛుండ దండోల్లస ద్బీజపూరమ్
గలద్దర్ప సౌగంధ్యలోలాలి మాలం
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

ధ్వని అగుటచే వీణానాదమందలి లయచే తెరచిన నోరు కలవాడు, ప్రకాశించు తొండముపై విలసిల్లు బీజపూర మున్నవాడు మదజలం కారుచున్న బుగ్గలపై అంటుకొన్న తుమ్మెదలు కలవాడు, ఈశ్వర పుత్రుడు అగు గణాధీశుని స్తుతించు చున్నాను.

03. ప్రకాశ జ్జపారక్త రత్నప్రసూన-
ప్రవాల ప్రభాతారుణ జ్యోతిరేకమ్।
ప్రలంబోదరం వక్రతుండైక దంతం
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

జపాపుష్పము, ఎర్రని రత్నము, పువ్వు, చిగురుటాకు, ప్రాతఃకాల సూర్యుడు వీటన్నిటి వలే ప్రకాశించుచున్న తేజోమూర్తి, వ్రేలాడు బొజ్జ కలవాడు, వంకరయైన తొడము ఒకే దంతము కలవాడు ఈశ్వర పుత్రుడు అగు గణాధీశుని స్తుతించు చున్నాము.

04. విచిత్ర స్ఫురద్ రత్నమాలా కిరీటం
కిరీటోల్లస చ్చంద్రరేఖా విభూషమ్।
విభూషైకభూషం భవధ్వంస హేతుం
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

విచిత్రముగా ప్రకాశించు రత్నమాలా కిరీటము కలవాడు, కిరీటముపై తళతళలాడుచున్న చంద్రరేఖా భరణమును ధరించినవాడు, ఆభరణములకే ఆభరణమైన వాడు, సంసార దుఃఖమును నశింపచేయువాడు, ఈశ్వర పుత్రుడు అగు గణాధీశుని స్తుతించుచున్నాను.

05. ఉదంచ ద్భుజావల్లరీ దృశ్యమూలో-
చ్చల ద్భ్రూలతా విభ్రమ భ్రాజదక్షమ్।
మరు త్సుందరీ చామరైః సేవ్యమానం
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

పైకెత్తిన చేతుల మొదలులు చూడ దగినట్లున్న వాడు కదలుచున్న కనుబొమల విలాసముతో ప్రకాశించు నేత్రములు కలవాడు, దేవతాస్త్రీలచే చామరములతో సేవించ బడుచున్నవాడు, ఈశ్వరపుత్రుడు అగు గణాధీశుని స్తుతించుచున్నాను.

06. స్ఫురన్నిష్ఠురాఽఽలోల పింగాక్షితారం
కృపాకోమలోదార లీలాఽవతారమ్।
కలాబిందుగం గీయతే యోగివర్యై-
ర్గణాధీశ మీశాన సూనుం త మీడే॥

ప్రకాశించుచున్నవి, కఠినమైనవి, కదలుచున్నవి, పింగళ వర్ణము కలవి, అగు కంటిపాపలు కలవాడు, కృపచే కోమలుడై ఉదార లీలాస్వరూపుడు, కలాబిందువు నందున్న వాడుగా యోగివరులచే స్తుతింపబడు వాడు, ఈశ్వరపుత్రుడు అగు గణాధీశుని స్తుతించుచున్నాను.

07. య మేకాక్షరం నిర్మలం నిర్వికల్పం
గుణాతీత మానంద మాకార శూన్యమ్।
పరం పారమోంకార మామ్నాయ గర్భం
వదంతి ప్రగల్భం పురాణం త మీడే॥

ఏ గుణాధీశుని ఏకాక్షరము, నిర్మలము, నిర్వికల్పము, గుణాతీతము, ఆనందస్వరూపము, నిరాకారము, సంసార సముద్రమునకవతలి తీరమునందున్నది, వేదములు తనయందు కలది అగు ఓంకారముగా పండితులు చెప్పుచున్నారో, ప్రగల్భుడు, పురాణ పురుషుడు అగు ఆ వినాయకుని స్తుతించు చున్నాను.

08. చిదానంద సాంద్రాయ శాంతాయ తుభ్యం
నమో విశ్వకర్త్రే చ హర్త్రే చ తుభ్యమ్
నమోఽనంతలీలాయ కైవల్య భాసే
నమో విశ్వబీజ ప్రసీదేశసూనో॥

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

జ్ఞానానందముతో నిండినవాడవు, ప్రశాంతుడవు అగు నీకు నమస్కారము. విశ్వమును సృష్టించువాడవు, సంహరించు వాడవు అగు నీకు నమస్కారము. అనంతమైన లీలలు కలిగి ఒకడిగానే ప్రకాశించు నీకు నమస్కారము. ప్రపంచమునకు బీజమైన వాడా! ఈశ్వరపుత్రుడా! ప్రసన్నుడవగుము.

09. ఇమం సు స్తవం ప్రాతరుత్థాయ భక్త్యా
పఠేద్యస్తు మర్త్యో లభేత్సర్వకామాన్।
గణేశ ప్రసాదేన సిద్ధ్యంతి వాచో
గణేశే విభౌ దుర్లభం కిం ప్రసన్నే॥

ఉదయముననే నిద్రలేచి భక్తితో ఈ మంచి స్తోత్రమును ఏ మానవుడు పఠించునో అతడు అన్ని కోరికలను పొందును. గణేశుని అనుగ్రహముచే వాక్కులు సిద్ధించును. అంతటా వ్యాపించిన గణేశుడు ప్రసన్నుడైనచో పొందలేనిది ఏముండును?

// ఇతి శ్రీమత్పరమ హంస పరివ్రాజాకాచార్య శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య విరచితం శ్రీ గణేశ భుజంగం సమాప్తమ్ //

ఫలం: సర్వకార్య సిద్ధి, వాక్సిద్ధి.

- - - = - - -

రామాయ రామ భద్రాయ రామచంద్రాయ వేదసే।
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః॥

- - - = - - -

శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే।
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే॥

- - - = - - -

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)